# విజ్ఞాన భారతి హై స్కూల్లో ఉచిత కంటి వైద్య శిబిరం

**తెలంగాణ వీణ, మేడ్చల్ జిల్లా 3 :**

ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మేడ్చల్ జిల్లా గ్రంథాలయం చైర్మన్ బొంగునూరు శ్రీనివాస్ రెడ్డి అన్నారు. తుంకుంట మునిసిపల్ పరిధిలోని శ్రీ విజ్ఞాన భారతి హై స్కూల్ తుంకుంట లో సోమవారం ఎం ఎస్ రెడ్డి లయన్స్ కంటి హాస్పిటల్ మౌలాలి సహకారంతో ఏర్పాటు చేసినటువంటి ఉచిత ఐ చెకప్ క్యాంపును ఆయన ప్రారంభించారు అదేవిధంగా విజ్ఞాన భారతి పాఠశాలలో నిర్వహించినటువంటి వసంత పంచమి అక్షరాభ్యాస కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులచే అక్షరాభ్యాసము చేయించాడు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ రెడ్డి ఐ హాస్పిటల్ చైర్మన్ చింతల రామచందర్, ప్రైవేట్ స్కూల్ రాష్ట్ర అసోసియేటెడ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, ప్రైవేట్ స్కూల్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోనె హనుమంత రెడ్డి, విజ్ఞాన్ గ్రూప్ స్కూల్స్ కరస్పాండెంట్ ఖేంబడి జంగారెడ్డి ,ప్రిన్సిపల్ గోనె సంగీత పాఠశాల ఉపాధ్యాయులు మరియు ఐ హాస్పిటల్ ప్రతినిధులు పాల్గొన్నారు





# ఎస్సీ వర్గీకరణ అమలుకై లక్షల డప్పులు వేల గొంతులు కార్యక్రమానికి ఓయూ జేఏసీ మద్దతు

**తెలంగాణ వీణ/ఓయూ:**

ఫిబ్రవరి 7న ఎమ్మార్పీఎస్ తలపెట్టిన లక్ష డబ్బులు, వేల గొంతులు సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఓయూ జెఏసి చైర్మన్ కొత్తపల్లి తిరుపతి పిలుపునిచ్చారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద కొత్తపల్లి తిరుపతి ఆధ్వర్యంలో వేల గొంతులు లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అంశం సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇవ్వడం జరిగింది తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయాలని కోరారు. ఉద్యోగ నోటిఫికేషన్ కంటే ముందే ఎస్సీ వర్గీకరణ అమలు చేసి ఎస్సీ సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా చూడాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఆదివాసి విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సాగబోయిన పాపారావు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణ తెలంగాణ రాష్ట్రంలో అమలుకై ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ మందా కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 7న హైదరాబాదులో తలపెట్టిన వేల గొంతులు, లక్షతప్పుల కార్యక్రమంలో దళిత, బహుజన, ఆదివాసీ విద్యార్థులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు అరేం అరుణ్, గౌరీ వేణి ప్రవీణ్, రాజు,శోభన్ బాబు,ఆంజనేయులు,కుమార్, విజయ్, శ్రీనివాస్,శ్యామ్, రాజ్ కుమార్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.





# తిన్న ఆహారం తొందరగా డైజెషన్ అవ్వడానికి ఈ ఆల్కలైన్ ప్యూర్ జెల్ నీరు తోడ్పడుతుందని..

## ఆల్కలైన్ ప్యూర్ జెల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్..

**తెలంగాణ వీణ/తార్నాక:**

అతి తక్కువ ధర కేవలం లీటర్ 20 రూపాయలకు మాత్రమే ఆల్కలైన్ వాటర్ ను వినియోగదారులకు అందిస్తున్నామని ఆల్కలైన్ ప్యూర్ జెల్ సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఖాజా హుస్సేన్ తెలిపారు. ఈ మేరకు ఆల్కలైన్ ప్యూర్ జెల్ వాటర్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని హబ్సిగూడలోని ఓ హోటల్లో నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సంస్థ ఎండి ఖాజా హుస్సేన్, డైరెక్టర్ సుజాత హాజరై ప్రారంభించారు. తిన్న ఆహారం తొందరగా డైజెషన్ అవ్వడానికి ఈ ఆల్కలైన్ ప్యూర్ జెల్ నీరు తోడ్పడుతుందని తెలిపారు. రోగనిరోధక శక్తిని పెంపొందించడానికి కూడా ఈ నీరు సహాయపడుతుందని తెలిపారు. ప్రతి ఒక్కరు ఆల్కలైన్ ప్యూర్ జెల్ నీరు తాగి ఎలా ఉందో ఫీడ్ బ్యాక్ ఇవ్వాలని కోరారు. ప్రతిరోజు ఆల్కలైన్ నీరు తాగడం వల్ల తమ ఆరోగ్యాన్ని మెరుగుపరచుకోవచ్చని ఆల్కలైన్ వాటర్ వల్ల ఎన్నో ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని సూచించారు. ప్యూర్ జెల్ వాటర్ 250 ఎంఎల్ నుంచి రెండు లీటర్ల వరకు ఉత్పత్తి చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతానికి తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో మాత్రమే తమ ప్రొడక్ట్ అందుబాటులో ఉందని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దేశవ్యాప్తంగా ఆల్కలైన్ వాటర్ ను ఉత్పత్తి చేస్తామని అన్నారు.








# పోలీసులను ఆశ్రయించిన నూతన జంట

**తెలంగాణ వీణ,మహబూబాబాద్ జిల్లా:**

గత కొంతకాలంగా ప్రేమించుకున్న ఇరువురు పెళ్లితో ఒకటయ్యారు. వివరాల్లోకి వెళితే డోర్నకల్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిగా పనిచేస్తున్న రమేష్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి చెందిన శ్రీవిద్య హైదరాబాదులో ఉద్యోగం చేస్తున్న క్రమంలో పరిచయం ఏర్పడింది.ఇరువురు ఒకరినొకరు ప్రేమించుకున్నారు.ఇంట్లో తమ తల్లిదండ్రులు పెళ్లి సంబంధాలకు ప్రయత్నిస్తున్నారు.దీంతో తను ప్రేమించిన రమేష్ తో గార్ల వెంకటేశ్వర్లు స్వామి గుడిలో పెళ్లి చేసుకున్నట్లు వధువు సిఐ రాజేష్ కు ఫిర్యాదు ద్వారా తెలియజేశారు.కుటుంబీకుల నుంచి ఇబ్బందులు కలక్కుండా చూడాలని అభ్యర్థించారు.శీలం శ్రీనివాస్,గాజుల వేణుగోపాల్ తదితరులు ఉన్నారు.




# ఎస్సీ వర్గీకరణను వెంటనే అమలు చేయాలి- దరువు ఎల్లన్న

**తెలంగాణ వీణ/తార్నాక:**

తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ ఏబిసిడి వర్గీకరణను వెంటనే అమలు చేయాలనీ రాష్ట్ర నాయకుడు, కళాకారుడు దరువు ఎల్లన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ అమలు చేయాలనీ కోరుతూ ఫిబ్రవరి 7న ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించతల పెట్టిన వేల గొంతులు, లక్షడప్పులు భారీ సాంస్కృతిక కార్యక్రమాన్ని విజయవంతం చేయాలనీ కోరుతూ తార్నాక డివిజన్ మాదిగ సంఘాల నాయకులు సోమవారం లాలాపేటలో డప్పుల ర్యాలీ నిర్వహించారు. అంతకంటే ముందుగా లాలాపేటలోని బిఆర్ ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నేతలు నివాళ్లు అర్పించారు. అనంతరం లాలాపేట ఇసుకబాయి వరకు డప్పుల ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా దరువు ఎల్లన్న మాట్లాడుతూ రాజ్యాంగం అందించిన రిజర్వేషన్ ఫలాలను జనాభా దామాషా ప్రకారం వర్గీకరించాలనీ అన్నారు. ఇదే విషయాన్ని భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు స్పష్టం చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో పాకాల నాగరాజు, ముత్యాల గీతాదయాకర్, మణెమ్మ, కుమార్ షాను, ఎర్ర నాగరాజు, గాయత్రి, పద్మ, విజయకుమారి తదితరులున్నారు.



# ఢిల్లీ ఎన్నికల ప్రచారానికి తెర

## 5న ఎన్నికలకు భారీగా ఏర్పాట్లు

**న్యూఢిల్లీ,ఫిబ్రవరి 3(తెలంగాణ వీణ):**

దేశ రాజధాని దిల్లీలో అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి తెర పడింది. సాయంత్రం 5గంటలకు అన్ని రాజకీయ పార్టీల మైకులు మూగబోయాయి. 70 అసెంబ్లీ స్థానాలకు ఫిబ్రవరి 5న పోలింగ్ జరగనుండగా.. 8వ తేదీన వారి భవితవ్యం తేలనుంది. పోలింగ్‌కు ముందు రెండు రోజులు కీలకం కావడంతో అప్రమత్తమైన ఎన్నికల సంఘం ప్రలోభాలను అరికట్టేందుకు నిఘా పెంచింది.చివరి రోజున రాజకీయ పార్టీలు హోరాహోరీ ప్రచారం నిర్వహించాయి. అధికారం కాపాడుకునేందుకు అధికార ఆమ్‌ఆద్మీ పార్టీ అనేక హామీలతో ప్రజల్లోకి వెల్లింది. రెండు దశాబ్దాలకు పైగా అధికారానికి దూరమైన భాజపా చివరి రోజు 22 రోడ్ షోలు నిర్వహించింది. ఒక్కసారి అవకాశం ఇవ్వాలంటూ ఓటర్లకు విజ్ఞప్తి చేసింది. 2013కు ముందు పదిహేనేళ్లు పాలించిన కాంగ్రెస్.. మరోసారి అధికారంలోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేసింది. మరోవైపు ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు ఎన్నికల సంఘం విస్తృత ఏర్పాట్లు చేసింది. ఎన్నికల సంఘం ప్రకారం.. దిల్లీలో 1.56కోట్ల మంది ఓటర్లు ఉన్నారు. వీరికోసం 13,766 పోలింగ్ స్టేషన్లను ఏర్పాటు చేయగా.. ఇందులో దివ్యాంగుల కోసం 733 కేంద్రాలున్నాయి.పోలింగ్ కేంద్రాల వద్ద రద్దీని తెలుసుకునేందుకు క్యూ మేనేజిమెంట్ సిస్టమ్ అప్లికేషన్‌ను దేశంలోనే తొలిసారిగా ప్రవేశపెడుతున్నారు. వృద్ధులు, దివ్యాంగుల కోసం ముందస్తు పోలింగ్ సదుపాయం కల్పించగా.. ఇప్పటికే 7,980 మంది తమ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పోలింగ్ నేపథ్యంలో దేశ రాజధానిలో భారీ సంఖ్యలో కేంద్ర బలగాలను మోహరించారు. 200 కంపెనీలకు పైగా సాయుధ బలగాలు, 15వేల మంది హోంగార్డులు, 35వేల మంది దిల్లీ పోలీసులు ఎన్నికల విధుల్లో ఉండనున్నారు. 3వేల పోలింగ్ బూత్‌లను సున్నితమైనవిగా గుర్తించిన ఎన్నికల అధికారులు.. కొన్ని ప్రాంతాల్లో డ్రోన్లతో పర్యవేక్షించేందుకు సిద్ధమయ్యారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనకు సంబంధించి జనవరి 7 నుంచి ఇప్పటివరకు 1049 కేసులు నమోదయ్యాయి. లక్ష లీటర్ల మద్యాన్ని సీజ్ చేయడంతోపాటు 1353 మందిని అరెస్టు చేశారు. రూ.77కోట్ల విలువైన 196 కిలోల డ్రగ్స్‌ను స్వాధీనం చేసుకున్నారు.



